ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్ మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




# మార్చిలోనే భగభగ



## మండుతున్న ఎండలు... అప్రమత్తంగా ఉండాల్సిన సమయం

**నిజామాబాద్ రూరల్: మార్చి, 11 (ప్రజా జ్యోతి)**

వేసవికాలం ప్రారంభమవడంతో జిల్లాలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఉదయం నుంచే ఎండ కాస్త ఎక్కువగా ఉండగా, మధ్యాహ్నం సమయానికి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతూ ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు అత్యవసర పనులు తప్ప బయటకు రావడానికి ఆసక్తి చూపడం లేదు. పట్టణాలు, గ్రామాల్లో మధ్యాహ్నం వేళల్లో రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాధారణంగా రద్దీగా ఉండే బజార్లు, వీధులు కూడా ఎండ కారణంగా నిశ్శబ్దంగా కనిపిస్తున్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు కూడా తమ పనులను ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో పూర్తి చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వేసవి ప్రభావం చిన్నపిల్లలు, వృద్ధులపై ఎక్కువగా పడే అవకాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



# పోలీస్ స్టేషన్లలో పారదర్శక సేవలు

- సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఎస్పీ యం.రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి మార్చి 11. (ప్రజాజ్యోతి)**

బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యతనూతన కానిస్టేబుళ్లను అనుభవజ్ఞుల మార్గదర్శకత్వంలో ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలి విధుల్లో చురుకుతనం, నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలిసెక్షన్ ఇన్చార్జిల శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ దిశానిర్దేశం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం నిర్వహించిన సెక్షన్ ఇన్చార్జిల ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ల పనితీరును మెరగుపరచడం మరియు పర్యవేక్షణను బలోపేతం చేయడంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

# మహిళలు ప్రతిరంగంలో ముందుండాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




## రైల్వే ఆధునికరణ పనులకు

# నిధులు ఇవ్వండి

### కేంద్ర రైల్వే మంత్రి కి ఎమ్మెల్యే వినతి



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 11. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఆర్‌ఓబి ల నిర్మాణం విషయమై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ని దేశ రాజధాని ఢిల్లీలో కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారు కామారెడ్డి పట్టణ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ కై ఏబిఎస్ఎస్ (అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్) (ఎస్టినేషన్) విస్తరణ కింద ఓరియంటల్ పాఠశాల నుండి దర్శన్ థియేటర్ ముందు వరకు

## గర్గుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ

### -విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలతో సందడి
### - పాల్గొన్న డీఈఓ రాజు, ఎంఈఓ ఎల్లయ్య




కామారెడ్డి రూరల్, మార్చి 11 (ప్రజా జ్యోతి):

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఆనందోత్సాహాలతో కళకళలాడింది. పదవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జీవితంలోని చివరి రోజులను స్నేహితులు, ఉపాధ్యాయులతో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఈ వేడుక విద్యార్థులకు మరపురాని జ్ఞాపకంగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) రాజు, మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) ఎల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మలుపు అని తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యతోనే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ముందుకు సాగాలని చెప్పారు.

కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఆటపాటలు, నృత్యాలు, ఫోక్ సాంగ్స్‌తో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా ఫోక్ సాంగ్స్‌కు చేసిన నృత్యాలు అక్కడ ఉన్న వారందరినీ అలరించాయి. విద్యార్థుల డాన్స్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సహ విద్యార్థులు, ఉపాధ్యాయులు చప్పట్లతో వారిని అభినందించారు.

విద్యార్థులు తమ పాఠశాల జీవితంలో జరిగిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాలలో గడిపిన రోజులు తమ జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని తెలిపారు. కొందరు విద్యార్థులు తమ ఉపాధ్యాయులపై ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. కష్టపడి చదివితేనే విజయాన్ని సాధించవచ్చని, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పాఠశాల పేరు ప్రతిష్ఠలను నిలబెట్టాలని కోరారు.

అలాగే పదవ తరగతి విద్యార్థులు తమకు బోధించిన ఉపాధ్యాయులను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఆశీస్సులు అందిస్తూ వారి భవిష్యత్తు ?జ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగి, పదవ తరగతి విద్యార్థులకు చిరస్మరణీయంగా నిలిచింది.

## మహిళలు ప్రతిరంగంలో ముందుండాలి

కామారెడ్డి ప్రతినిధి మార్చి 11. (ప్రజాజ్యోతి)

జిల్లా వయోవృద్ధుల, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం బుధవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సమాజంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. పురుషులతో సమానంగా మహిళలు విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడలు తదితర అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, దేశ స్థాయిలో విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడా రంగాల్లో, స్వచ్ఛంద సంస్థల కు చెందిన ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. ఐడీఓసీలోని వివిధ విభాగాలకు చెందిన మహిళల కోసం ఆటలు, పాటలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొత్తం 150 మంది మహిళలను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శాలువాలు, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద మహిళలకు స్వయం ఉపాధి పొందేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్ లో శిక్షణ ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వామ్యమై పేద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చిన సోనియా శంకరును అభినందించారు. ఆమెను శాలువాతో సన్మానించి జ్ఞాపకను అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిచ్కుంద మున్సిపల్ చైర్‌పర్సన్ సీమా సెట్‌కార్, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, అడిషనల్ డీఆర్‌డీఓ విజయలక్ష్మి, డీపీఆర్‌ఓ తిరుమల, సీడబ్ల్యూసీ సభ్యురాలు స్వర్ణలత, జిల్లా మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది శారద, తులసి, సౌందర్య, అరుణ్ కుమార్, బాల రక్షాభవన్ అధికారి స్రవంతి, చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ సిబ్బంది, సఖి కేంద్రం సిబ్బంది కవిత తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఆధునికరణ పనులకు నిధులు ఇవ్వండి

అభివృద్ధి చేయాలని దాని కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కేంద్ర రైల్వే మంత్రి కి విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు.

అలాగే పాత రైల్వే క్వార్టర్ లను తొలగించి కొత్తగా వివేకానంద కాలనీ వైపు నిర్మించాలని, అలాగే స్టేషన్ రోడ్ వైపు ఉన్న రైల్వే భవనాలు వివేకానంద కాలనీ వైపు నిర్మించాలని అలాగే నూతన రైల్వే భవనం మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జి కి సంబంధించిన ప్లాన్స్ పూర్తి అయ్యాయని మంత్రి నుండి సానుకూల స్పందన వచ్చిందని వాటి నిర్మాణానికి ప్లాన్స్ పూర్తి చేసి ప్లాన్స్ డిపార్ట్మెంట్ నుండి కనస్ట్రక్షన్ డిపార్ట్మెంట్ పంపారని త్వరలోనే నిధులు కేటాఇస్తూ అనుమతులు కూడా ఇస్తామని కేంద్ర రైల్వే మంత్రి స్వయంగా తెలిపారు .

అంతే కాకుండాజిల్లా కేంద్రంలో మూడు చోట్ల ఆర్‌ఓబి రోడ్ ఓవర్ బ్రిడ్జి ల ఏర్పాటు చేయాలని గతంలో చేసిన వినతులకు స్థల పరిశీలన, జాయింట్ ఇన్స్పెక్షన్ సాయిల్ టెస్టింగ్ అన్ని త్వరలో పూర్తి చేయాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు

అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో పనులు ప్రారంభమై రెండు సంవత్సరాల లోపు పనులు పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. ఈ విషయంలో తనకు పూర్తిగా సహకారం అందిస్తున్న కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో సహకరించిన మాజీ కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల కి శాసన సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

మార్చిలోనే భగభగ

అధిక ఎండ కారణంగా దాహం, అలసట, తలనొప్పి, నీరసం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఎండలో ఎక్కువసేపు తిరిగితే హాట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం కూడా ఉందని తెలిపారు. అందువల్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

బయటకు వెళ్లే సమయంలో తలకు గుడ్డ లేదా టోపీ ధరించడం, గొడుగు వాడడం, తరచుగా నీరు తాగడం వంటి అలవాట్లు పాటించాలి. అలాగే చల్లని పానీయాలు, మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్లరసాలు తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత ద్రవాలు అందుతాయని వైద్యులు సూచిస్తున్నారు.

వేసవికాలంలో రైతులు కూడా తమ పనులను ఉదయం మరియు సాయంత్రం వేళల్లో చేసుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మధ్యాహ్నం వేళల్లో పొలాల్లో పనిచేయడం కష్టంగా మారడంతో రైతులు ఎండ తగ్గిన తర్వాతే పనులు చేపడుతున్నారు. మరోవైపు పశువులకు తగినంత నీరు అందించేలా రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఎండ తీవ్రత కారణంగా చెరువులు, బావులు, కుంటల్లో నీటి మట్టం క్రమంగా తగ్గుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఈనెల ఆఖరి వరకు పొలాలకు కూడా నీళ్లు అందకపోవచ్చు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి పూర్తిగా ప్రారంభమైతే తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల నీటి వనరులను సంరక్షించడం, నీటిని వృథా చేయకుండా ఉపయోగించడం చాలా అవసరమని అధికారులు సూచిస్తున్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ఎంఈఓ



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 11

ఇందల్వాయి మండలంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను మండల విద్యాశాఖ అధికారి ఎస్ గాయత్రి మేడం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందల్వాయి మండలంలో అత్యధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పనిచేయడం చాలా గర్వకారణంగా ఉందని ఎంఈఓ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి దేశ అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని కొనియాడారు . ఆడపిల్లల్ని ఉన్నంతగా చదివించినప్పుడే సంపూర్ణమైన సాధికారత సాధ్యమవుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి మేడం, మాధురి మేడం ,రేఖా మేడం ,రజిని మేడం లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు సంబరాలలో పాల్గొని నాట్యము, ఏకపత్రాభినయనం, మిమిక్రీ సాంస్కృతిక కార్యక్రమాలు లో పాల్గొన్నారు .గన్నారం గ్రామ సర్పంచ్ శ్రీమతి కర్ణం సుజాత శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మహిళ అభివృద్ధి కోసం తమప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి గారు మహిళలకు అనేక రకాలుగా సహాయపడుతున్నారని కొనియాడారు. గన్నారం గ్రామ మహిళ వార్డు మెంబర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరైనారు .కార్యక్రమ నిర్వహణ కు పిఆర్టియు ఇందల్వాయి మండల శాఖ అధ్యక్షులు భార్గవ ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తోడ్పాటునందించి ఏర్పాట్లు చేశారు .ఇంకా మండలంలోని బీసీటీయూ అధ్యక్షులు వినోద్, గంగా మోహన్ ,ఎస్సీ ఎస్టీ యూనియన్ గంగాధర్ గారు, విజయ్ కుమార్ గారూ, అవదేశ్ పంతులు ఇంకా చాలామంది మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లలో పారదర్శక సేవలు

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన సెక్షన్ ఇన్చార్జిలతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి, స్టేషన్లలో పిటిషన్ మేనేజ్‌మెంట్ సకాలంలో జరుగుతుందా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎటువంటి పక్షపాతం లేకుండా పని విభజన జరగాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సెక్షన్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు.

సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పౌరుడికి సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతిలో ఏకరూప నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. చట్టంపై ప్రజలకు విశ్వాసం పెరగాలంటే బాధితులకు సమయానికి న్యాయం అందడం అత్యంత ముఖ్యమని ఎస్పీ నొక్కి చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, తక్షణ పరిష్కారం అందించేలా పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విచారణ ప్రక్రియలో పారదర్శకత పాటించినప్పుడే పోలీస్ శాఖపై ప్రజల గౌరవం మరింత పెరుగుతుందని తెలిపారు.

ముఖ్యంగా సీనియర్ సిబ్బంది తమ అనుభవాన్ని ఉపయోగించి కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు సరైన మార్గదర్శకత్వం అందించి వారిని ఉత్తమ పోలీసులుగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతిరోజు విధులకు హాజరయ్యే ముందు ఆ రోజు చేయాల్సిన పనులను సరైన ప్రణాళికతో సిద్ధం చేసుకుంటే పని ఒత్తిడి తగ్గి, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, పీసీఆర్ సీఐ నరేష్, జిల్లాలోని వివిధ సెక్షన్ ఇన్చార్జిలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ భౌతికయానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాళులు

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 11. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి భౌతిక కాయానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బుధవారం నివాళులర్పించారు.
?తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న షబ్బీర్ అలీ, మోహన్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి సంతాపం వ్యక్తం చేశారు.ఆసుపత్రి అధికారులతో మాట్లాడి, మోహన్ రెడ్డి మృతదేహానికి దగ్గరుండి పోస్టుమార్టం ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూశారు.మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. పార్టీ ఒక బలమైన నాయకుడిని కోల్పోయిందని, వారి కుటుంబానికి ప్రభుత్వం మరియు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## గ్రామపంచాయతీ నిధులను త్వరగా విడుదల చేయాలి



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 11. (ప్రజాజ్యోతి)**
ప్రభుత్వం నుండి రావాల్సిన పెండింగ్ గ్రామపంచాయతీ గ్రాండ్స్ మరియు ఎస్ డి ఎఫ్ గ్రాంట్స్ మరియు ఏసిడిపి నిధులు మన ఊరు -మన బడి ప్రోగ్రాం లో స్కూల్ లో పెట్టిన డబ్బులు సైతం రిలీజ్ కావడం లేదు కావున ఇట్టి విషయాన్నీ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాల్సిందిగా ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి తో మాట్లాడాల్సిందిగా మాచారెడ్డి గ్రామం నుండి బుధవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని తన నివాసంలో కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హంజి నాయక్, శ్రీశైలం యాదవ్, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నాగ్లూర్ లో 'పీఎం విశ్వకర్మ' పథకం ద్వారా కుట్టుమిషన్ల పంపిణీ

**గాంధారి, మార్చి 11 (ప్రజాజ్యోతి)**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ పథకం గ్రామీణ ప్రాంతాల్లో చేతివృత్తులు నిర్వహించే వారికి ఉపయోగకరంగా మారుతోంది. ఈ పథకం ద్వారా గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామంలో బుధవారం ముగ్గురు మహిళా లబ్ధిదారులకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.లబ్ధిదారులైన ఉక్కుబాయి ఇంద్రబాయి, ముక్కల సునీత, గడ్డసాని భారతమ్మలకు సుమారు రూ.15,000 విలువైన కుట్టుమిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల వైస్ ప్రెసిడెంట్ జాదవ్ రమేష్ పాల్గొని యంత్రాలను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా జాదవ్ రమేష్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తులపై ఆధారపడి జీవించే వారి ఆర్థిక స్వావలంబన కోసం పీఎం విశ్వకర్మ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కుట్టుపని వంటి వృత్తుల ద్వారా జీవనోపాధి పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.



## నేరల్‌లో మహిళా భవనానికి రూ.10 లక్షలు మంజూరు...

### సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం



**గాంధారి, మార్చి 10 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని నేరల్ గ్రామంలో మహిళా భవనం నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయడంతో బుధవారం గ్రామంలో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేరల్ గ్రామ సర్పంచ్ రాథోడ్ దేవిసింగ్, ఉపసర్పంచ్ ఆళ్ల చిన్న సాయిలు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె. అయూబ్, పార్టీ ఉపాధ్యక్షుడు సుద్దాల లక్ష్మణ్, నాయకులు ఎర్ర సాయన్న, లక్ష్మణ్ కరోబార్, గఫర్ (మార్కెట్ కమిటీ డైరెక్టర్), అబ్బు, హరిజన లక్ష్మణ్, ఆళ్ల నడిపి సాయిలు, మారుతి, స్వామి, జోర్మల్ తదితరులు హాజరయ్యారు.మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సీఏ విమల, ఆళ్ల పద్మ, హౌసుల జయమ్మతో పాటు డాక్రా మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో మహిళల సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించేందుకు మహిళా భవనం ఎంతో ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

## ధూమపాన నిరోధ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**రాజంపేట మార్చి 11 (ప్రజా జ్యోతి)**
రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ధూమపాన నిరోధ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి డాక్టర్ విజయమహాలక్ష్మి మాట్లాడుతూ ధూమపానం వల్ల టీబీ సహా అనేక ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ధూమపానం ఆరోగ్యానికి తీవ్ర హానికరమని, ప్రజలు దీనిపై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది రోగులకు ధూమపానం వల్ల కలిగే అనర్థాలపై వివరించి, ధూమపానం మానుకోవాలని సూచించారు.

## బీర్కూర్ గ్రామ పంచాయితీ లో గ్రామసభ



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ మార్చ్ 11ప్రజా జ్యోతి**
బీర్కూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సెక్రెటరీ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ కార్య క్రమానికి రెవెన్యూ, విద్యుత్, విద్యా శాఖ, వెటర్నరీ అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సెక్రటరీ జమ ఖర్చులు చదివి వినిపించారు ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇసుక , మెరం లేక ఇల్లు నిర్మాణాలు నిలిచిపోయాయని వెంటనే ఇసుక పర్మిషన్ ఇవ్వాలని కోరారు 12వ వార్డ్ 8 వ వార్డులలో విద్యుత్ కల్వర్ట్స్ వాటర్ సప్లై సమస్యలపై మాట్లాడారు స్పందించిన సర్పంచ్ సెక్రటరీ చిన్నచిన్న సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేశ్వర రావు , రాజు, అవారి గంగారాం, శశి కాంత్ పాల్గొన్నారు.

## మోషన్ పూర్ లో పాలన- ప్రగతి

### - సర్పంచ్ జార లక్ష్మి రాజయ్య




**రామారెడ్డి మార్చ్ 11 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండలం మోషంపూర్ గ్రామం లో ప్రజా పాలనా -ప్రగతి ప్రణాళిక 99 రోజుల లో భాగంలో వాటర్ ట్యాంక్ లు శుభ్రంగా ఉంచాలని తడి చెత్త పొడి చెత్త పై పజలకు హావగాహనా కల్పించలని అలాగే బ్రిచింగ్ పౌడర్ అవసరాన్ని బట్టి నీటిలో వేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సెక్రటరీ హరి లత, సర్పంచ్ జరా లక్ష్మి రాజయ్య, ఉపసర్పంచ్ వంగ సంతోష్ రెడ్డి,వార్డు సభ్యులు కరికే సత్యరాజ్, అర్ని శివరాజ్, పొన్నాల రజిని, మహేష్, కళ్లెం రాజయ్య, సాకాలి లత, నరేష్, చామకాంటి నరేష్, సిందం వినోదా, గ్రామ సిబ్బంది పాలొగొన్నారు.

## నాగిరెడ్డిపేట్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మురళి మోహన్ గౌడ్

**నాగిరెడ్డిపేట్,మార్చి11(ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డిపేట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా మురళి మోహన్ గౌడ్ (చినూర్) గ్రామా సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం మండల కేంద్రంలోని గోపాల్ పెట్ గ్రామాపంచాయితీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామా సర్పంచులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం నూతన అధ్యక్షుడిగా మురళి మోహన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు మురళి మోహన్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందున బాధ్యత మరింత పెరిగిందని, అందరి సహకారంతో మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.సర్పంచ్ ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.అనంతరం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిని ఆయా గ్రామాల సర్పంచులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.



# బాటిళ్లు సేకరించే నెపంతో ఇళ్లలో చోరీలు





- అంతర్ జిల్లా దొంగతనాల ముఠా గుట్టురట్టు
- ఇద్దరు నిందితుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు
- వెండి ఆభరణాలు, నగదు, వాహనాలు స్వాధీనం
- ఏఎస్పీ శ్రీ బి. చైతన్య రెడ్డి,

కామారెడ్డి ప్రతినిధి మార్చి 11. (ప్రజాజ్యోతి)

ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకుంటున్నట్లు నటిస్తూ గ్రామాల్లో తిరిగి తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా ముఠాను భిక్నూర్ పోలీసులు పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి, పర్యవేక్షణలో భిక్నూర్ పోలీసులు చేపట్టిన దర్యాప్తులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

భిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 06-03-2026 న రామేశ్వరపల్లి గ్రామంలో ఒక ఇంటి తలుపులు పగులగొట్టి రెండు జతల వెండి పట్టేగొలుసులు మరియు రూ.10,000 నగదు దొంగతనం జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అలాగే 08-03-2026 న భిక్నూర్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం తాళం పగులగొట్టి హుండీలోని సుమారు రూ.1,000 నగదు దొంగిలించిన ఘటనపై మరో కేసు నమోదు చేశారు.

ఈ రెండు కేసులపై పోలీసులు దర్యాప్తు చేపట్టగా, భిక్నూర్ ప్రాంతంలోని బిటిఎస్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న లంబాడీ శ్రావణి (21) అనే మహిళను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో ఆమె తన భర్త శ్రీనివాస్ తో కలిసి పై రెండు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకుంది.

కేసు వివరాల్లోకి వెళ్తే:

సంగారెడ్డి జిల్లాకు చెందిన శ్రావణి మరియు ఆమె భర్త శ్రీనివాస్ దొంగతనాన్ని ఒక వృత్తిగా మార్చుకున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకుంటున్నట్లు తిరుగుతూ ఏ ఇల్లు తాళం వేసి ఉందో గమనించి (రెక్కీ), క్షణాల్లో తాళాలు పగులగొట్టి దోచుకోవడం వీరి శైలి. గత ఫిబ్రవరిలో ముదిమానిక్ గ్రామంలో వీరు దొంగిలించిన 4 తులాల బంగారాన్ని నర్సాపూర్‌కు చెందిన స్క్రాప్ వ్యాపారి పర్థం ఏలియాకు అమ్మగా వచ్చిన రూ. 1.70 లక్షలతో విలాసాల కోసం పల్సర్ ఎన్ఎస్ 200 బైక్‌ను కొనుగోలు చేశారు. దొంగిలించిన సొత్తుతో జల్సాలు చేస్తూ పట్టుబడకుండా తప్పించుకు తిరుగుతున్న ఈ ముఠా ఎట్టకేలకు పోలీసులకు చిక్కింది

దొంగిలించిన వెండి ఆభరణాలను నర్సాపూర్‌కు చెందిన స్క్రాప్ వ్యాపారి పర్థం ఏలియా ఏ ప్రవీణ్ (26) కు అమ్మినట్లు తెలిపింది. దీంతో అతనిని కూడా అదుపులోకి తీసుకొని కేసులో నిందితుడిగా చేర్చారు.

నిందితుల వివరాలు:

ఎ1: లంబాడీ శ్రావణి, ఎ2: శ్రీనివాస్ ( ప్రస్తుతం పరారీలో వున్నాడు ఎ3: పర్థం ఏలియా ఏ ప్రవీణ్

నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు (రికవరీ)

# విరబూసిన మోదుగు ప్రకృతి పుష్పాలు

### ప్రజా జ్యోతి కెమెరాకు చిక్కిన క్లిప్

రామారెడ్డి మార్చ్ 11 (ప్రజా జ్యోతి)

మోదుగ పువ్వులను అగ్ని పూలు అని కూడా పిలుస్తారు. ఎర్రని అందమైన పూల గుత్తులతో మోదుగ చెట్టు చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. మోదుగ చెట్టును కింశుక వృక్షం అని కూడా అంటారు. మోదుగ పువ్వులు చిలక ముక్కు లాగా కొక్కెంలా ఉండి నారింజ వర్ణంలో చాలా అందంగా ఉండి చూపరులను కనువిందు చేస్తాయి. మోదుగ పూల పుప్పొడిని వినియోగించి హోలీ రంగులలో కలిపే పదార్థాన్ని తయారు చేస్తున్నారు.

ఈ మోదుగ పూల ఆకులను అనేక పూజా కార్యక్రమాల్లో వినియోగిస్తున్నారు. ఈ పువ్వులు పరమ శివునికి ఎంతో ప్రీతి పాత్రమైనవిగా మన పూర్వీకులు చెప్పుకునేవారు. ఈ చెట్టు యొక్క బెరడును ఎండబెట్టి దానిని హోమాలలో ఉపయోగించే వారు. ఈ బెరడును కాల్చి ఇంట్లో ఉంచడం ద్వారా చెడు వాసన, దుర్గాంధము పోగొట్టవచ్చు. చెట్టు యొక్క కలపను ప్యాకేజీ బాక్సుల తయారీలలో కూడా వినియోగిస్తున్నారు. అయితే మండలంలోని పలు గ్రామాల శివారులో రోడ్డు పక్కన అడవిలో మోదుగు పువ్వులు ముందుగానే విరబూశాయి. ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి.ఈ పువ్వులు హోళీ



పండుగ కు వాడే సహజ రంగుల్లో వడనున్నారు. హోళీ పండుగకు కి పువ్వుల రంగును సహజంగా చందుకోవడానికి ఉపయోగిస్తారు. రోడ్డు పక్కన చూపర్లను ఆకట్టుకునే విధంగా విరబయ్యడంతో స్థానికులు ఆచార్యపోతున్నారు.దీంతో మండలంలోని కేంద్ర శివారు లో కనిపించడంతో ("ప్రజా జ్యోతి") కెమెరా క్లిక్ మనిపించింది.



## నూతన ఆర్డీవోకు సన్మానం


నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),మార్చి11(ప్రజాజ్యోతి);

ఎల్లారెడ్డి నూతన ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన రోడ్డ ప్రభాకర్ ను ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మర్యాదపూర్వకంగా కలిసి,పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో పరిపాలన మెరుగుపరచాలని, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీవో ను కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగేశ్వర్,రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనం మంజూరు కానట్టేనా..?

రామారెడ్డి మండల కేంద్రంలో ప్రస్తుతం ఉన్న ఆయా గ్రామాలలోని స్వయం సహాయక మహిళ గ్రామ సంఘాల కు సొంత భవనాలు గతంలో కేటాయించడం జరిగింది. అదేవిధంగా నూతనంగా మంజూరు చేసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు 114 గ్రామాలకు గాను నూతన భవనాలను మంజూరు చేయడం జరిగింది. ఇదే విషయమై మేజర్ మండల కేంద్రం రామారెడ్డి మండలానికి నూతన భవనాల మంజూరు విషయమై మండల ఐకెపి ఏపీఎం పద్మావతి ని వివరణ కోరగా నూతనంగా మంజూరైన భవనాలలో మండల కేంద్రానికి నూతన మహిళా సంఘ భవనం మంజూరు కాలేదని తెలిపారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు స్పందించి నూతన భవనాలను మంజూరు చేయవలసిందిగా కోరారు

## ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా జువ్వాడి పాఠశాలను సందర్శించిన ఎం ఈ ఓ శ్రీహరి



గాంధారి, మార్చి 11 (ప్రజాజ్యోతి)

ప్రజాపాలన వారోత్సవాల సందర్భంగా గాంధారి మండలం జువ్వాడి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న బల్లలు, కుర్చీలను మరమ్మత్తులు చేయించడంతో పాటు పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టారు.పాఠశాల పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, ఉపాధ్యాయులు కూడా పాల్గొని పాఠశాల అభివృద్ధికి సహకరించారు.విద్యార్థులకు పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ పాఠశాల వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలని ఎంఈఓ శ్రీహరి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో భాగంగా అంగన్వాడి సెంటర్ తనిఖీ

రామారెడ్డి మార్చ్ 11 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ లో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ప్రతినెల సర్పంచ్ అధ్యక్షతన, ఉప సర్పంచ్ , వార్డు సభ్యుల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులుగా సర్పంచ్, ఆశా వర్కర్ , గర్భిణీ మహిళా ఏడు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు,మూడు నుండి ఆరు సంవత్సరాల తల్లులు ఒక రిటైర్డ్ ఉద్యోగి , ఒక సైన్స్ టీచర్, కిషోర్ బాలిక , స్వయం సహాయక సభ్యులు ఒకరు లేదా ఇద్దరు , అంగన్వాడి కార్యకర్త ఆశా వర్కర్ ఆధ్వర్యంలో అదేవిధంగా ముఖ్య అతిథులుగా చేసినటువంటి అధికార ప్రతినిధులు ఆధ్వర్యంలో ప్రతినెల లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.పౌష్టికాహారం పంపిణీ పై అవగాహన కల్పించి గర్భిణీ బాలింతలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు సలహాలు సూచనలు చిన్నపిల్లలకి హైట్ వెయిట్ మెజర్మెంట్ చేయడం పౌష్టికాహారం ప్రత్యేకంగా అందించడం లాంటివి కార్యక్రమాం లో వివరిస్తారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చౌకి లక్ష్మి , అంగన్వాడీ టీచర్ అంజమ్మ, ఆశ వర్కర్, హరీష్,మారుతి, గర్భిణీ, బాలింతలు,పిల్లల తల్లులు, పాల్గొన్నారు.



# అక్రమంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణంను నిలిపివేయాలి

## -ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపిన పోచారం గ్రామస్తుడు

నాగిరెడ్డిపేట్,మార్చి11(ప్రజాజ్యోతి);

నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో గ్రామానికి చెందిన శిఖం భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ను నిలిపివేయాలని గ్రామానికి చెందిన జగన్ రెడ్డి బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.గ్రామానికి చెందిన కర్రోళ్ల శ్యామల భర్త కిరణ్ తన స్థలంలో కాకుండా గ్రామానికి చెందిన గ్రామ శిఖం భూమిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారని,కాగా ఈ స్థలం గ్రామానికి చెందిందని గత నెల ఫిబ్రవరి 23న కామారెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన,అలాగే ఈ నెల 2వతేదీన నాగిరెడ్డిపేట్ తహాశీల్దార్ కార్యాలయంలోని ప్రజావాణిలో పిర్యాదు చేసిన ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఫిర్యాదుతో నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు .



ఎంపీడీఓ వివరణ కోరగా.....

పోచారం గ్రామంలో గ్రామానికి చెందిన శిఖం భూమిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపడుతున్న విషయం నా దృష్టికి రాలేదని గురువారం గ్రామాన్ని సందర్శించి ఇంటి నిర్మాణం పరిశీలించి ఒకవేళ అక్రమ నిర్మాణం అయితే చర్యలు తీసుకుంటామని ఇంచార్జి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# క్యాసంపల్లి తండాలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

**కామారెడ్డి రూరల్, మార్చి 11 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాలో పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు బుధవారం ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గేదెలు, పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది.గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పశువైద్య శాఖకు చెందిన డాక్టర్ రవికిరణ్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ బాలు తదితర వైద్యులు పశువులకు టీకాలు వేసి పశుపోషకులకు పశువుల ఆరోగ్య సంరక్షణపై సూచనలు ఇచ్చారు.
ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత టీకాల కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని పశుపోషకులు తమ పశువులకు టీకాలు వేయించేందుకు మంచి



స్పందన చూపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పశుపోషకులు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారూ

# మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

**కామారెడ్డి రూరల్, మార్చి 11 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ భీమయ్య లక్ష్మిరాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు.మిషన్ భగీరథ నీరు అందుబాటులో లేకపోవడంతో గ్రామంలోని ప్రతి గల్లీకి నీటి ట్యాంకర్లను పంపించి ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారు. గ్రామంలోని అన్ని వార్డులు, గల్లీలలో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తూ ప్రజల అవసరాలను తీర్చేలా చర్యలు తీసుకుంటున్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ భీమయ్యల లక్ష్మిరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. మిషన్ భగీరథ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సమస్య పరిష్కారమై గ్రామానికి మళ్లీ సాధారణంగా నీటి సరఫరా ప్రారంభమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
గ్రామ ప్రజలు సర్పంచ్ చేపట్టిన ఈ చర్యలను అభినందిస్తూ, తాగునీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై నేడు జిల్లాలో వర్క్ షాప్



**నాగిరెడ్డిపేట్,మార్చి11(ప్రజాజ్యోతి);**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికపై నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిర్వహించే వర్క్ షాప్ ను విజయవంతం చేయాలనీ ఆయా గ్రామాల సర్పంచులకు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కోరారు.బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కు సంబంధించిన ఏడవ రోజు వాటి లక్ష్యాలు, ప్రాముఖ్యత గురించి శిక్షణ ఇస్తారని, ప్రజాప్రతినిధుల అవగాహన, విధుల నిర్వహణ ఉపయోగ పడే విధంగా శిక్షణ సామాగ్రిని కూడా అందజేస్తారని తెలిపారు.మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు అందరు హాజరై గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జరిగే కళాభారతి ఆడిటోరియంలో శిక్షణలో పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్ చారి,ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ రాజ్ కుమార్ , ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో వార్డు పరిశుభ్రత

**- సర్పంచ్ బండి ప్రవీణ్**




**రామారెడ్డి మార్చ్ 11 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని 13వ వార్డులో మసీద్ ప్రాంతం లో చెత్తాచెదారంతో పేరుకుపోయిన సమస్యను తక్షణమే గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ , ఉప సర్పంచ్ నవీన్ , వార్డ్ మెంబర్ హరీష్ స్పందించి తక్షణమే ప్రజాపాలన 99 రోజుల భాగంగా జెసిబి సహాయంతో క్లీన్ చేయడం జరిగింది. ఈ విషయంపై వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా పాలనలో భాగంగా చెత్త బండి ప్రారంభోత్సవం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 11**
బీబీపేట మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బిబిపేట గ్రామ సర్పంచ్ ఏదుల సాత్విక సాయి బుధవారం రోజున చెత్త బండిని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎదుల సాత్విక సాయి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ గ్రామపంచాయతీ తరపున ఒక రిక్షాను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇట్టి రిక్షా సహాయంతో ప్రతి ఇంటింటి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో డంపింగ్ చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఎదుల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, మరియు వివిధ వార్డు సభ్యులు, సెక్రెటరీ రమేష్ కుమార్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ముస్లీం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు

**నాగిరెడ్డిపేట్,మార్చి11(ప్రజాజ్యోతి);**
రంజాన్ నెల ప్రారంభమై ఉపవాస దీక్షలు (రోజా) నిర్వహించుకుంటున్న తరుణంలో లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నీరుడి రాజు బుధవారం మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు రోజా ఉపవాసం దీక్షలు విడిచి మగ్రిబ్ నమాజు చేసిన అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.. ఈ ఇఫ్తార్ విందులో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి,విఠల్ రెడ్డి,సుధాకర్,సాయాగౌడ్,సంజీవులు పాల్గొన్నారు. అనంతరం నీరుడి రాజును మజ్లిస్ కమిటీ నాయకులు శాలువాతో సన్మానించారు.



# ఆడపిల్లలను చదివించండి - ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి




మహిళా ఉద్యోగులను సన్మానించిన ఎమ్మెల్యే

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

నిజామాబాద్ రూరల్: మార్చి, 11 (ప్రజా జ్యోతి) ఆడపిల్లలను ఉన్నతంగా చదివించినప్పుడే సంపూర్ణ మహిళా సాధికారత సాధ్యమవుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.బుధవారం టీఎన్జీవోఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, సంఘం జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ నేతృత్వంలో స్థానిక సంఘ భవనంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు సంఘం నాయకులు పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా టీఎన్జీవోఎస్ సంఘం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ ఉమారాణి దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు.మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇటీవల టీఎన్జీవోఎస్ సంఘం కోసం తన



నియోజకవర్గంలో ఎకరం భూమి కేటాయించినందుకు సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఉద్యోగుల సౌకర్యార్థం కళ్యాణ మండపం ఏర్పాటు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి అంశాలను పరిష్కరించాలని సంఘం నాయకులు ఎమ్మెల్యేను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు రూపొందించినా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కాబట్టి ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేసి ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని సూచించారు.అలాగే ఉద్యోగులు తమ పిల్లలను ముఖ్యంగా ఆడపిల్లలను పెళ్లి పేరిట చదువులకు అడ్డుకట్ట వేయకుండా ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. అప్పుడే మహిళా సాధికారత నిజంగా సాధ్యమవుతుందని అన్నారు. తన నియోజకవర్గంలో మహిళల సౌకర్యార్థం సుమారు 160కి పైగా మహిళా సంఘ భవనాలు నిర్మించినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, పార్టీ నాయకులు రామచందర్ గౌడ్, అంబర్ సింగ్, డివిజన్--1 కార్పొరేటర్ అగ్గు భోజన్న, టీఎన్జీవోఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారాం, రాష్ట్ర కార్యదర్శి పోలా శ్రీనివాస్, జిల్లా సహాయ అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నేతికుంట శేఖర్, మహిళా కార్యవర్గ సభ్యులు సునీత, ఇందిరా, గీతారెడ్డి, మంగమ్మతో పాటు మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అడుగంటిన భూగర్భ జలాలు... ఎండుతున్న పంటలు

## ఎండిన వరి పంట గొర్లకు మేతగా

## సిరికొండ మండలంలో రైతుల ఆవేదన

**నిజామాబాద్ రూరల్: మార్చి, 11 (ప్రజా జ్యోతి)**



సిరికొండ మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో వరి పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రబీ (యాసంగి) సీజన్‌లో రైతులు ఆశలతో వేసిన పంటలు నీటి కొరత కారణంగా ఎండిపోతుండటంతో తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు.సిరికొండ మండలం హుస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన నిమ్మల మహేష్ తన పొలంలో వేసిన వరి పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్ల నుంచి నీరు రావడం తగ్గిందని, దీంతో మరో బోరు 700 అడుగుల లోతు వరకు త్రవ్వించినా తక్కువగా మాత్రమే నీరు పడిందని తెలిపారు. చదువుకుని ఉద్యోగం రాకపోవడంతో వ్యవసాయం చేసుకుంటున్నానని, అయితే నీటి సమస్యతో పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నానని ఆయన వాపోయారు. మహేష్ ఎం.ఏ., బి. ఈడి., డి.ఈడి. విద్యాభ్యాసం పూర్తి చేసినప్పటికీ నోటిఫికేషన్లు లేక ఉద్యోగం రాకపోవడంతో వ్యవసాయంపైనే ఆధారపడ్డానని చెప్పారు.



ఇదే గ్రామానికి చెందిన నాగులపల్లి మహేష్ కూడా తన అన్నతో కలిసి ఐదు ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు. అయితే 400 అడుగుల లోతులో ఉన్న బోరు ఎండిపోవడంతో మరో బోరు 750 అడుగుల వరకు త్రవ్వించినా చుక్క నీరు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వరి పంట పూర్తిగా ఎండిపోతుందని దానిలో గొర్లను మేపుతున్నామని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎండిన పంటలపై వెంటనే సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

### అడుగంటిన భూగర్భ జలాలు

రబీ సీజన్‌లో సిరికొండ మండలంలో దాదాపు 25 నుండి 26 వేల ఎకరాల వరకు పంటలు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. రైతులు ప్రధానంగా బోర్లపై ఆధారపడి వరి పంట సాగు చేశారు. అయితే ఈ ఏడాది భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోవడంతో బోర్లలో నీరు ముందుగానే తగ్గిపోయింది.నీటి కొరత తలెత్తే అవకాశం ఉందని భావించి రైతులు ఒక నెల ముందుగానే వరి నాట్లు వేసి పంట కోతకు సిద్ధం చేయాలని భావించారు. అయితే ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, చెరువులు, కుంటల్లో నీటి మట్టం త్వరగా తగ్గిపోవడంతో రైతుల ఆశలు నీరసించాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోవడంతో నీటి వనరులు వేగంగా ఎండిపోతున్నాయి.

### ఆరుతడి పంటలు వేయాలని సూచనలు

రబీ సీజన్‌లో నీటి కొరత ఉంటుందని ముందుగానే వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించినప్పటికీ పలువురు రైతులు వరి పంటనే సాగు చేశారు. ప్రస్తుతం పంటలు గొలక దశలో ఉండగా, కొన్ని పొట్ట దశలో ఉన్నాయి. ఈ దశలో పంటలకు ఎక్కువగా నీరు అవసరం అవుతుంది. అయితే చెరువులు, బోర్లు, బావుల్లో నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. కళ్లముందే పంటలు ఎండిపోతుండటాన్ని చూసి రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండిన పంటలపై సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# నేడు మాజీ జెడ్పీటిసి అంత్యక్రియలు



**రామారెడ్డి మార్చ్ 11 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్ర మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి కార్ యాక్సిడెంట్ లో అకాల మరణం సంభవించిన విషయం తెలిసిందే అయితే అంత్యక్రియలు మాత్రము కామారెడ్డి జిల్లా కేంద్రంలో వారి స్వగృహం నందు జరుగుతాయని తెలిపారు. ఈ యొక్క సంఘటన పై మండల కేంద్రంలో విషాద ఛాయలు అల్లుకున్నాయి.

# ఎర్రజొన్నకు యుద్దానికి ముడివేసిన వ్యాపారులు

**ఆర్మూర్,మార్చ్ 11 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు మందుల బాలు, అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు.ఇందులో కిసాన్ మోర్చా ముఖ్య నాయకులు నూతులశ్రీనివాస్, పాల్గోని ఇలా అన్నారు. ఎక్కడో జరుగుతున్నా యుద్ధనికి ఆర్మూర్ ప్రాంత జొన్న రైతులకు ఎలంటి సంబంధం లేదు మొన్నటి వరకు 3900 రూపాయల ఉన్న ధర ఇప్పుడు 3300 కు పడిపోవడం ఏంటని ఏద్దేవా చేసారు. జొన్నరైతులకు న్యాయంగా ధర కట్టించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వ్యాపారులు అంత ఒక్కటై రైతులకు ధర రాకుండా చేయడం కరెక్ట్ కాదు అని అన్నారు. రైతులకోసం పనిచేసే పార్టీలు ఇప్పుడు ఎటుపోయాయి అని అన్నారు. వ్యాపారులు రైతులనుండి ఎర్ర జొన్నలు కినుగోలు చేయాలనీ డిమాండ్ చేసారు. బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌట్ పల్లిలో ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు



**కమ్మర్ పల్లి మార్చ్ 11,ప్రజా జ్యోతి.**

కమ్మరపల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పశువులకు గాలి కుంటూ నివారణ టీకాల కార్యక్రమాన్ని చౌట్పల్లి గ్రామ సర్పంచ్  మహబూబ్ అలీ ప్రారంభించరు

26 గోజాతి, 140 గేదె జాతి పశువులకు ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యధికారి డాక్టర్ వసంత్ కుమార్ తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పశువుకు తప్పకుండ ఆరు నెలలకు ఒక్కసారి టీకా వేయించుకోవాలని సూచించారు.జీవాలు గాలికుంటూ వ్యాధి భారిన పడటంతో నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్ళు ఏర్పడి నడవలేకపోవడం, పాల ఉత్తప్తి తగ్గిపోవడము, చుడి పశువులు అబారషన్స్ అవ్వడం వంటి లక్షణాలు ఏర్పడతాయి అన్నారు.

రైతులు ముందు జాగ్రత్త కోసం తప్పకుండ గాలికుంటూ నివారణ టీకాలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాట్ల విశాల్, రైతులు, పశువైద్య సిబ్బంది సత్యం, స్వరన్ గోపాలమిత్ర పాల్గొన్నారు.

# రాజ్యసభ కు ఎన్నికైనందుకు శుభాకాంక్షలు

**ఆర్మూర్ మార్చ్ 11 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వేంనరేందర్ రెడ్డి,ని ఈరోజు వారి నివాసంలో కలిసి హార్దిక శు భాకాంక్షలు తెలిపిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,



# ఐదేళ్లు కష్టపడి చదివితే హీరో లు, ఐదేళ్లు కష్టపడకుండా ఉంటే జీరోలు.





**ధర్పల్లి :మార్చి/11 (ప్రజా జ్యోతి)**


ధర్పల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులకు తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు అందులో విందు భోజనం ఏర్పాటు చేశారు

ఫేర్వెల్ పార్టీ లో పాల్గొన్న విద్యార్థులు ఒకరీ కోకరు తాము చేసిన చిలిపి పనులు గుర్తు చేసుకుంటూ 9వ తరగతీ లొ చేసిన అల్లరి పనులు ఇంకా చేయరాదని ఆప్యాయంగా పలకరిస్తూ వీడ్కోలు ముగించారు

సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు సినిమా పాటలు డాన్సులు చేస్తూ ఆనందంగా గడిపారు ఇందులో వక్తలు మాట్లాడుతూ ఇప్పటి వరకు చదివిన చదువు తల్లిదండ్రుల రక్షణలో జరిగింది కానీ ఇకనుండి స్వేచ్ఛ జీవితంలోకి అడుగుపెడుతున్నారు అందుకే మీరు ఈ గడిపే ఐదు సంవత్సరాలు కష్టపడి చదివితే మిగతా 50 సంవత్సరాలు సుఖపడవచ్చు మంచి జీతం, మంచి గౌరవం, పొందవచ్చని సూచించారు, దానికి ఉదాహరణగా తమ దగ్గర చదివిన ఇద్దరు విద్యార్థులు ఒకే క్లాసులో కూర్చుండి నేర్చుకుని ఉన్నారు టీచర్లు చెప్పిన విధంగా చదువు చదివి ఉన్నత వర్గంలో ఉద్యోగం సంపాదించాడు, ఏసీ రూములో పనిచేస్తుంటారు ఇంకొక విద్యార్థి జులయి గా తిరిగిన విద్యార్థి చదువు ను పక్కనపెట్టి చదవకపోయినందుకు బయట శరీర శ్రమ తో సంపాదించుకుంటూ జీవనం సాగిస్తూన్నా డు అందుకని కష్టపడి చదవండి ఇష్టంగా ఉండండి అని వారు సూచించారు

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ఎస్సై శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మురళి తదితరులు పాల్గొన్నారు

## సేయింట్ పాల్ హై స్కూల్ లో చిన్నారుల షో




**ఆర్మూర్ మార్చ్ 11 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ ప్రీ--ప్రైమరీ విభాగం "బ్రైట్ బిగినింగ్స్" ఆధ్వర్యంలో ఈ రోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి వారి మొత్తం ప్రదర్శన, ఆత్మవిశ్వాసం వ్యక్తిత్వాన్ని గుర్తించి ప్రత్యేక టైటిళ్లతో సత్కరించారు. ఈ కార్యక్రమం చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రాథమిక విద్య ఎంత ముఖ్యమో తెలియజేసింది.తల్లిదండ్రులు కార్యక్రమాన్ని ఎంతో అభినందిస్తూ, చిన్నారులను ప్రోత్సహించిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.

## విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం

### తెలంగాణ యూనివర్సిటీలో "స్టూడెంట్స్ మెంటల్ హెల్త్ అండ్ వెల్-బీయింగ్" సెమినార్

**నిజామాబాద్ రూరల్: మార్చి, 11 (ప్రజా జ్యోతి)**

విద్యార్థుల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమతుల్యతపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డిచ్‌పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ఢ సైన్స్ సెమినార్ హాల్‌లో బుధవారం "స్టూడెంట్స్ మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ సెమినార్" అంశంపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీ 100–డే యాక్షన్ ప్లాన్లో భాగంగా నిర్వహించారు. స్టూడెంట్స్ సపోర్ట్ సెంటర్ (రూజ), సోషల్ వర్క్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సూర్యాస్ హెల్త్ ఆర్గనైజేషన్, నిజామాబాద్ మరియు ఆనంద మైండ్ కేర్, నిజామాబాద్ సంస్థలు సహకరించాయి.కార్యక్రమానికి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ఢ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు పాల్గొని విద్యార్థుల మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువులో ఎదురయ్యే ఒత్తిడిని సానుకూల దృక్పథంతో ఎదుర్కొనేలా తమ ఆలోచనలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. యాదగిరి గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి మానసిక ఆరోగ్యం కీలకమని తెలిపారు. అలాగే సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె.




రవీందర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొని విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వనరుల వ్యక్తులుగా పాల్గొన్న డాక్టర్ రవి తేజ ఇన్నమూరి (మెంటల్ హెల్త్ ఎక్స్‌పర్ట్, ఆనంద మైండ్ కేర్) మరియు మిస్టర్ రాజేంద్ర కుమార్ విక్రమ్ (కోఆర్డినేటర్, సూర్యాస్ హెల్త్ ఆర్గనైజేషన్) విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ సమతుల్యత వంటి అంశాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కె. రాజేశ్వరి (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఢ బి ఓ ఎస్, కోఆర్డినేటర్ -- స్టూడెంట్స్ సపోర్ట్ సెంటర్) మరియు డాక్టర్ అంజయ్య బండేలా (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఢ హెడ్, సోషల్ వర్క్ విభాగం) సమన్వయం చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి తహసీల్దార్‌గా గుర్రం బాలయ్య బాధ్యతల స్వీకరణ



**ఇందల్వాయి, మార్చి 11:**

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కం జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా గుర్రం బాలయ్య నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా గుర్రం బాలయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి చేరేలా చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.మండల ప్రజలు, సిబ్బంది మరియు పలువురు ప్రజాప్రతినిధులు గుర్రం బాలయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## గన్నారం గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులపై దౌర్జన్యం చేసిన విడిసి ఆగడాలు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 11**

ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులపై దౌర్జన్యం జరిగిందని ఆరోపిస్తూ ఎస్సీ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధితుల వివరాల ప్రకారం సర్వేనెంబర్ 856 లోని భూమిని వారు గత 30 సంవత్సరాలుగా కబ్జాల ఉంటూ సాగు చేసుకుంటూ వస్తున్నాము అనివారు తెలిపారు. ఇటీవల ఆ భూమిపై పెత్తందారుల కన్ను పడినట్టు ఎస్సీ కాలనీ వాసులు వాపోయారు. 856 భూమిలో బోరు వేసుకొని అంబేద్కర్ సంఘాన్ని నిర్మించుకోవాలని వారు దృఢ నిశ్చయంతో వారు ఉన్నారు. ఈ మధ్యలో కొందరి వీడిసి అండదండలు చూసుకుని ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సీ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు అయితే ఎమ్మార్వో బాధితులను సంప్రదించకుండా పెత్తం దారులతో చేయి కలిపి ఈ భూమి ప్రభుత్వం భూమి అని చుట్టూ కంచెను తొలగించి వేసిన బోరును తొలగించి. మాకు అన్యాయం చేసిందని ఇంచార్జి గా వచ్చిన ఎమ్మార్వో ను వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర నాయకులు బంగారు సాయిలు జిల్లా నాయకులు పాశంకుమార్ అన్నారు. పోలీస్ బలగాలను దించి వారికి ఇష్టము వచ్చినట్టు కొట్టడమే కాకుండా దుర్భాషలాడి ఇష్టం వచ్చినట్టు కొట్టారు వెంటనే సీఐ ఎస్ఐలను సస్పెండ్ చేయాలని బంగారు సాయిలు డిమాండ్ చేశారు వీరికి న్యాయం జరగకపోతే దళిత సంఘాల చేత ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు



## దూపల్లి లో ఘనంగా వీడ్కోలు సమ్మేళన కార్యక్రమం.

**రెంజల్, మార్చ్ 11(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 9వ తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమ్మేళన కార్యక్రమాన్ని ఇన్చార్జి హెడ్మాస్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెడ్మాస్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు బాగా చదువుకొని పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ ధనురి నర్సవ్వ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పది పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు మరియు ఉపాధ్యాయులకు అలాగే గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ రాణి విడిసి అధ్యక్షులు బాబన్న, లింగన్న, యాదవ్ సత్యనారాయణ, భూమరెడ్డి, గ్రామ యువకులు రఘుపతి లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

